కబ్జాల నుంచి భూములను కాపాడండి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు

విశాలాంధ్ర - విశాఖ: కబ్జాకు గురవుతున్న విలువైన ప్రభుత్వ భూములను పరిరక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు కోరారు. ఈ మేరకు ఆయన ఇ-మెయిల్‌లో లేఖ పంపారు. జిల్లా విశాఖ రూరల్ మండలం పరిధిలోని విశాలాక్షినగర్ వద్ద జాతీయ రహదారిని ఆనుకొని నాటు కోళ్లు అమ్మే ప్రాంతంలోని విలువైన 300 చదరపు గజాల ప్రభుత్వ భూమిని కబ్జాలకు అలవాటుపడిన కబ్జాదారులు అక్రమంగా చదును చేసి అన్యాక్రాంతం చేయడానికి రంగం సిద్ధం చేసుకొన్నారని, ఈ విషయం వివిధ వార్తా పత్రికల్లోనూ ప్రచురితమైందని తెలిపారు. ఈ విలువైన ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా చూడడంతో పాటు, ఈ కబ్జాల వెనుక ఉన్న అక్రమార్కులను గుర్తించి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

చలి-పులికి వణుకుతున్న అరకులోయ

తల్లడిల్లుతున్న వృద్ధులు, పిల్లలు

విశాలాంధ్ర - అరకులోయ: ప్రముఖ సందర్శిత ప్రాంతమైన ఆంధ్రా ఊటీ అందాల అరకులోయను చలి పులి వణికిస్తుంది. గత పది రోజుల క్రితం వరకు అంతంత మాత్రంగానే చలి ప్రభావం ఇటీవల ఉధృత రూపం దాల్చడంతో వృద్ధులు, పిల్లలు, స్థానికులు తల్ల డిల్లుతున్నారు. గత ఏడాది ఈ సమయంలో ఇటువంటి చలి ప్రభావం లేదని ఈ ఏడాది చలి ప్రభావం ఉధృ తంగా ఉండడంతో ఆశ్చర్య పోతున్నామని అరకులోయ ప్రాంత ప్రజలు అంటున్నారు. చింతపల్లి పాడేరు ఉష్ణోగ్రతల కంటే అరకులోయలో కూడా అతి తక్కువ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావడం చూస్తున్నామని ఈ ప్రాంత ప్రజలు చెప్పుకుంటున్నారు. గతంలో లంబసింగి, చింతపల్లి ప్రాంతంలో మాత్రమే కనిష్ట ఉష్ణోగ్రతలు చూసేవారమని అయితే గత మూడు రోజులుగా అరకు లోయ ప్రాంతంలో కూడా ఆరు డిగ్రీల కిందకి ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని పర్యాటకులతో పాటు ఈ ప్రాంత ప్రజలు విశేషంగా చెప్పుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా అరకు లోయలో వణికించే చలి పులికి వృద్ధులు, చిన్నారులు తల్లడిల్లు తున్నారు. అరకులోయ సందర్శనకు వచ్చే సందర్శకులు అరకులోయలో చలి దట్టంగా కమ్ముకున్న మంచును ఆస్వాదిస్తూ ఆహ్లాదపడుతుండగా కాశ్మీర్‌ను తలపించే విధంగా వాహనాలపై గడ్డకట్టే మంచును తిలకిస్తూ ఆశ్చర్యం పొందుతున్నారు. ఈ చలి ప్రభావం ఈ నెల 20వ తేదీ వరకు ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతుండడంతో స్థానికులు హడలిపో తున్నారు. పర్యాటకులు చలిని లెక్కచేయ కుండా ఆహ్లాదం పొందుతూ తమ మధుర అనుభూతులను కుటుంబ సభ్యులతో పంచుకొంటూ తమ కెమెరాల్లో బంధిస్తూ సెల్ఫీలు దిగుతూ మధురానుభూతిని అనుభవిస్తున్నారు.

నేవల్ పోలీస్ వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - పరవాడ: నేవల్ పోలీస్ వాహనం ఢీకొని వ్యక్తి తీవ్ర గాయాల పాలైన ఘటన మంగళవారం రావాడ శివారు బొట్టవానిపాలెం వద్ద చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గాజువాక ప్రాంతానికి చెందిన వై.తిరుపతయ్య ద్విచక్ర వాహనంపై అచ్యుతాపురం వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న నేవల్ పోలీస్ వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తిరుపతయ్య తీవ్ర ంగా గాయపడ్డాడు. గాయపడిన తిరుపతయ్యకు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న ఆధ్వర్యంలో గ్రామస్తులు సపర్యలు చేసి 108 వాహనంలో గాజువాక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉంటే ఈ ప్రాంతంలో రోడ్డు పెద్ద పెద్ద గుంతలు పడడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వియ్యపు చిన్నా ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం స్పందించి కనీసం గోతులైనా పూడ్చాలని ఆయన డిమాండ్ చేశారు.

దుర్గాలమ్మను దర్శించుకున్న ట్రాఫిక్ సీఐ

విశాలాంధ్ర - కొమ్మాది: చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని పీఎం-పాలెం ట్రాఫిక్ సీఐ ఎస్.సాయి దర్శించుకున్నారు. ఇటీవల ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు చేపట్టిన సాయి దుర్గాలమ్మను ఎస్ఐ మురళీకృష్ణతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆల య అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, పట్నాల రాంబాబు శర్మ, శం కర్ స్వామి తదితరులు ఆశీర్వదించారు. వారిని ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, కమిటీ సభ్యులు దుశ్శాలువతో సన్మానించి అమ్మవారి చిత్ర పటాన్ని అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సెక్రటరీ నాగోతి తాతారావు, పిళ్లా అప్పన్న, పోతిన రాంబాబు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌టీఎల్‌లో డైరెక్టర్ రాఘవేంద్రరావు

విశాలాంధ్ర - గోపాలపట్నం: నాన్-కాంటాక్ట్ క్రాస్ మీడియం కనెక్షన్ పై ఎన్.ఎస్.టి.ఎల్ ఆధ్వర్యంలో ల్యాబ్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన సాంకేతిక చర్చల సిరీస్ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ దర్శకుడు, నిర్మాత డాక్టర్ కె.రాఘవేంద్రరావు హాజరై మాట్లాడారు. సినీ ప్రపంచం యొక్క సృజనాత్మకత శాస్త్రీయ ప్రపంచం యొక్క ఆవిష్కరణలు విజయానికి దారితీస్తుందన్నారు. డి.ఆర్.డి.ఓ ల్యాబరేటరీస్ అభివృద్ధి చేస్తున్న ఆయుధాల వినియోగదారుల(ఆర్మీ, నేవీ, ఏయిర్ ఫోర్స్)తో పోల్చారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.టి.ఎల్ డైరెక్టర్ వై. శ్రీనివాసరావు, సీనియర్ శాస్త్రవేత్తలు పి.వి.ఎన్.గణేష్ కుమార్, బి.ఎస్.ఎస్ కృష్ణ కుమార్, ఇతర శాస్త్రవేత్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆడారికి ఘన నివాళులు

విశాలాంధ్ర - మల్కాపురం: విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీ రావుకు బుధవారం ఘన నివాళులు అర్పించనున్నట్టు కుమారుడు, విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. ఆయన మన మధ్య భౌతికంగా లేకపోయినా, నిత్యం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, పశ్చిమ నియోజకవర్గం వార్డ్ కార్పొరేటర్లు, ఇన్చార్జులు, వివిధ అనుబంధ సంఘాల సభ్యులు, రాష్ట్ర కార్పొరేషన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు బుధవారం జరిగే కార్యక్రమానికి హాజరై శ్రద్ధాంజలి ఘటించాలని కోరారు. ఈ సందర్భంగా పశ్చిమనియోజకవర్గం వార్డుల్లో నిర్వహించే అన్నసమారాధన కార్యక్రమానికి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

పెద్దకోటలో గడప-గడపకూ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని పెద్దకోట గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాల్గొన్నారు. పెద్దకోట పంచాయతీ పరిధిలోని వేలమామిడి, గుమ్మంతి, బోడ్డపుట్టు గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మూడు గ్రామాలకు సంబంధించి 243 గడపలను సందర్శించారు. ప్రతి గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, వైస్ ఎంపీపీ శకుంతల, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సూర్యనారాయణ, పెద్దకోట పంచాయతీ సర్పంచ్ సిరగం అన్నపూర్ణ, కొత్తూరు పంచాయతీ సర్పంచ్ సీతయ్య, కివర్ల పంచాయతీ సర్పంచ్ పుట్టబోయిన ముత్యాలమ్మ, పెద్దకోట సచివాలయం కన్వీనర్ గంగునాయుడు, దేముడు, అప్పారావు, మాజీ సర్పంచ్ పూజారి లక్ష్మి, వార్డు సభ్యులు వంతల చిన్నారి, సిదరి వలసి, మండల వైసీపీ సోషల్ కన్వీనర్ రుడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర - అనకాపల్లి: ఈనెల 22న జరగబోయే పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షల కోసం కేటాయించిన పరీక్ష కేంద్రాలను అనకాపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, డి.ఎస్.పి సునీల్ పరిశీలిం చారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేయవలసిన సౌకర్యాలపై సూచనలు చేశారు. అక్కడ చేయవలసిన ఏర్పాట్లపై ఆదేశాలు జారీ చేశారు.

పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్: మండలంలోని మాసాహెబ్ పేట గ్రామంలో హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. 2018 జనవరిలో స్థాపించిన హెల్పింగ్ హాండ్స్ సంస్థ అప్పటి నుంచి గ్రామంలో ఉన్న నిరుపేదలకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ రంగానికి చెందిన ఉద్యోగులు, వివిధ రంగాలకు చెందిన వారు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: అరకులోయ అంజలి రెసిడెన్సి వద్ద ఈనెల 18న అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర పిసిసి డెలిగేట్ నెంబర్ పి.చిన్న స్వామి తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశానికి పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి రాకేష్ రెడ్డి హాజరవుతున్నట్లు చెప్పారు. కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థికి ఆర్థికసాయం

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలోని గంధవరం పంచాయతీకి చెందిన కొత్తల సోనియా శ్రీకాకుళం ఐఐఐటీలో సీటు సాధించింది. విద్యార్థి ఇలాంటి మరెన్నో విజయాలు చేరుకోవాలని గ్రామ ఉపాధ్యాయులు, ఇతర శాఖలకు సంబంధించి ఉద్యోగుల నుండి చిరుసాయంగా పదివేల రూపాయలు అందించారు.

జాతీయ యోగా కళా సిరి అవార్డ్‌కు ఎంపికలు

విశాలాంధ్ర - చోడవరం: ఈనెల 27, 28, 29 తేదీల్లో కర్ణాటక రాష్ట్రం బెంగళూరు శివ జ్యోతి యోగ కేంద్ర ఆధ్వర్యంలో యోగా ఉత్సవంలో భాగంగా 8 నుండి 80 సంవత్సరాలు వరకు యోగ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు, స్త్రీలు, పురుషులకు యోగా కళా శిరి అవార్డ్‌కు ఎంపికలు జరుగుతాయని ఏ.పి. స్టేట్ యోగ ఇన్‌ఛార్జ్, చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం గురువు పుల్లేటి సతీష్ మంగళవారం తెలిపారు. ఎంపికలకు ఈ నెల 24వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరిలో యోగాపై అవగాహన కల్పించి అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలనే ఆలోచనతో ఈ అవార్డ్సను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రాష్ట్రంలో ఉన్న యోగ క్రీడాకారులు అందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలిపారు. మరిన్ని వివరాలకు 9291276900 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

పట్టాలు తప్పిన కిరండూల్ రైలు

విశాలాంధ్ర - అనంతగిరి: విశాఖపట్నం-కిరండూల్ (08551) రైలుకు చెందిన జనరల్ సెకండ్ క్లాస్ కోచ్ (రైలు వెనుక నుండి 6వది) కొత్తవలస-అరకు సెక్షన్‌లోని శివలింగపురం స్టేషన్ యార్డు సమీపములో 45/3 నుంచి 45/7 మధ్య పట్టాలు తప్పింది. ఆ కోచ్‌లోని ప్రయాణికులందరినీ ఇతర కోచ్‌లకు తరలించగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. విశాఖ డిఆర్ఎం అనుప్ సత్పతి తన అధికారుల బృందంతో కలిసి వెంటనే యాక్సిడెంట్ రిలీఫ్ మెడికల్ ట్రైన్‌లో పునరుద్ధరణ పనులను పర్యవేక్షించడానికి స్థలానికి చేరుకున్నారు. పట్టాలు తప్పిన కోచ్‌ను విడిచిపెట్టిన తర్వాత, మిగిలిన ప్రయాణీకులందరితో పాటు మిగిలిన రైలు ముందుకు ప్రయాణానికి బయలుదేరింది.

సబ్‌ప్లాన్ గడువు పొడిగించాలి

డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జేవీ ప్రభాకర్

విశాలాంధ్ర - విశాఖ: ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ గడువు 2023 జనవరితో ముగుస్తున్న నేపథ్యంలో మరో 10 సంవత్సరాలు పెంచాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జేవీ ప్రభాకర్ డిమాండ్ చేశారు. దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎల్.ఐ.సి. బిల్డింగ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని అన్ని దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వ ర్యంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జునకి వినతి పత్రం సమర్పిస్తున్న నేపథ్యంలో స్థానికంగా ఉన్న దళిత నేతలతో కలిసి ఈ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్య క్రమం నిర్వాహకుడు జె.వి. ప్రభాకర్, అంబేద్కర్ భవన్ అధ్యక్షుడు కళ్యాణ్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులను నవరత్నాలకు దారి మళ్లించి ఎస్.సి., ఎస్.టి.లకు తీరని అన్యాయం చేస్తుందని, దళితులకు మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయ లేదని, తెలంగాణలో మాదిరిగానే ఎస్.సి., ఎస్.టి. స్పెషల్ డెవలప్‌మెంట్ చట్టం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.రాంబాబు, ఎస్.రాజు, గంగాధర్, ముధపాక శ్రీనివాస్, బొడ్డు నాయుడు, పతివాడ రాంబాబు, కాంతారావు, ఎం.శ్రీనివాస్, ఎస్.నాగ రాజు పలు దళిత సంఘాల నేతలు హాజరయ్యారు.

గంగిరెడ్ల కాలనీలో అక్రమ నిర్మాణం

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 94వ వార్డు గంగిరెడ్ల కాలనీ రహదారికి ఆనుకుని అక్రమంగా వ్యాపారానికి షెడ్డు నిర్మించారు. జీవీఎంసీ జోన్-8 కార్యాలయానికి కూతవేటు దూరంలో జరిగిన ఈ అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోకుండా అధికారులు చోద్యం చూస్తున్నారు. అధికార పార్టీ నాయకుల ఆదే శాలతో అక్రమ కట్టడాలకు అధికారులు వత్తాసు పలు కుతున్నారని అక్కడి ప్రజలు మండి పడుతు న్నారు. సంక్రాంతి సెలవుల్లో సందడిలో సడేమియా అన్నట్టు ఎంచక్కా అక్రమంగా షాపు నిర్మించేశారని, గతం లోనూ రోడ్డుపైనే షాపులు నిర్మించి వ్యాపారం చేసు కుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలే ఇరు కైన రోడ్డు అందులో సగం కబ్జా చేసి షాపులు నిర్మిం చడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతామని వారు చెబుతున్నారు. ఇకనైనా జీవీఎంసీ అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహి

మాజీ మంత్రి కోండ్రు మురళి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: దళితుల ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహి అని మాజీ మంత్రి కోండ్రు మురళి అన్నారు. మంగళ వారం విశాఖ టీడీపీ కార్యాలయంలో ఆయన మీడి యాతో మాట్లాడుతూ జీవో నెంబర్ 77 తీసుకు వచ్చి దళితులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ప్రైవేట్ విద్య సంస్థలో చదివితే ఏ రకమైన సహాయం ప్రభుత్వం అందించడం లేదన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లను తీసేసారని అన్నారు. ఎస్సీ, ఎస్టీల మీద అట్రాసిటీ కేసులు పెట్టిన ఘనత జగన్‌దే అన్నారు. బలహీన వర్గాలకు వైసిపి ప్రభుత్వం ద్రోహం చేస్తోందని అన్నారు. ఈ మూడున్నరేళ్లలో ఒక్క బ్యాక్ లాగ్ పోస్ట్ ఇవ్వలేదని మండిపడ్డారు. జగన్ ఒక సైకో అని, ఆయనకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ప్రజలకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు సుదేవ్

విశాలాంధ్ర - కె.కోటపాడు: మండలంలోని ఎ.కోడూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లెక్కల మల్లేశ్వరరావు కుటుంబానికి చెందిన లెక్కల సాత్విక్ సుదేవ్ (3వతరగతి) జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికయ్యాడు. గత ఏడాది నవంబరు 30న విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్, వోల్గా ఆర్చరీ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆర్చరీ (అండర్-9) రికర్వ్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ నెల 13,14,15 తేదీలలో విజయవాడలో వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఎన్.టి.పి.సి, ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, వోల్గా అర్చరీ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించారు. మరలా ఇవే పోటీలలో మిక్స్ (బాలురు, బాలికలు) విభాగంలో ఫైనల్ మ్యాచ్‌లో తెలంగాణ టీంతో తలపడి రజిత పతకం సాధించాడు.

విజేతలకు బహుమతి ప్రదానం

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం పాలవలస గ్రామ పంచాయతీలో ప్రతి ఏటా సంక్రాంతి నుండి మూడు రోజులు జరిగిన క్రికెట్ పోటీల్లో విజేతలకు మార్కెటింగ్ డైరెక్టర్ రౌతు శ్రీను చేతుల మీదుగా బహుమతులు అందించారు. మంగళవారం జరిగిన ఫైనల్‌లో జెకె వారియర్స్ జట్టు విజేతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాలవలస రమేష్, భూర్లే గణపతి, నిమ్మల శ్రీను, బిఎస్ నాయుడు, జి.సురేష్, నిమ్మల ఆనంద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు పక్కా ఏర్పాట్లు చేయండి

పీఓ రోణంకి గోపాల క్రిష్ణ

విశాలాంధ్ర - పాడేరు: ఈనెల 26వ తేదీన నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఐటీడీఏ పీఓ రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశిం చారు. ఐటీడీఏ కార్యాలయం డా. బి.ఆర్. అంబేడ్కర్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసుతో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికా రులతో మంగళవారం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో స్థానిక తలారిసింగి గిరిజన సంక్షేమ ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాలలో 74వ గణతంత్ర దినో త్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై శకటాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి వివిఎస్ ప్రభాకర రావు, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఐ.కొండలరావు, డీఈఓ డా.పి.రమేష్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బిఎస్ నంద్, జిల్లా ఉద్యానవన అధికారి రమేష్ కుమార్ రావు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం

విశాలాంధ్ర - హుకుంపేట: ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటామని వైసీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి చెట్టి వినయ్ అన్నారు. అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని గొప్పులపాలేం, వై.బాకూరు గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామల్లో గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వై.బాకూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పాడి అప్పలస్వామి కుటుంబాన్ని, అనారోగ్యంతో బాధపడుతున్న మృతుడు అప్పలస్వామి భార్య రాజులమ్మను పరామర్శించారు. గ్రామల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

విశాలాంధ్ర - జికేవీధి: జికేవీధి మండలం కేంద్రంలో కీర్తిశేషులు పసుపులేటి లక్ష్మమ్మ, దొండ రేకమ్మ, బంపూరి కొండమ్మల జ్ఞాపకార్థం వైద్యులు పసుపులేటి లక్ష్మణరావు, ఉపాధ్యాయుడు దొండ కాలేశ్వరరావు, పసుపులేటి కిషోర్ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు జిల్లా యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 50 మంది మహిళలకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం సభ్యులు ముక్కలి కళ్యాణి, ముక్కలి మహేష్, గుంట బుజ్జిబాబు, చెక్క నాగరాజు, గుంట అజయ్, కోర్ర నాగేష్, కిల్లో రాము తదితరులు పాల్గొన్నారు.

తాండవ జలాశయం వద్ద పర్యాటకుల సందడి

విశాలాంధ్ర - నాతవరం: తాండవ జలాశయం వద్ద పర్యాటకులు సందడి చేస్తున్నారు. సంక్రాంతి సెలవులు నేపథ్యంలో అధిక సంఖ్యలో పర్యాటకులు ఇక్కడకు వచ్చి సందడి చేస్తున్నారు. జలాశయంను, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కొలపరి వైద్య శిబిరంలో సూపర్ స్పెషాలిటీ సేవలు

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలోని కొమ్మంగి పంచాయతీ కొలపరి గ్రామంలో మంగళవారం కాకినాడకు చెందిన ట్రినిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ట్రినిటీ ఆసుపత్రి డైరెక్టర్లు రిక్కీ గూటం, కిషోర్‌ల సహాయ, సహకారాలతో చర్చ్ ఆఫ్ క్రైస్ట్ కో -ఆర్డినేటర్ బ్రదర్ బిపి క్యాంప్ బెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం కు విశేష స్పందన వచ్చింది. గిరిజనులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ ఆసుపత్రి వైద్యులు విజయ్ మోహన్, మురళి, భరత్, సచివాలయం ఏఎన్ఎం లు జర్త సత్యవతి, సిహెచ్ కాంతామని, పొటుకూరి సత్యవతి పాల్గొన్నారు.

In the Honourable court of the VIIth additional district judge at visakhapatnam.
IA 545/22 O.S. 448/12
Between
Vadamodula Srinivasarao
.......Petitioner/plff
And
Gadi Israel (died)+others
....Respondents/Debts
Notice
The respondents in the above IA described below are avoiding receipt of notice through court and by registered post hence the respondents.
(R4) Sri Gadi Bhaskararao s/o late Israel aged 39 years re siding at LIG-2 HB Colony, Seetha mmadhara. Visakhapatnam - 13.
(R5) Smt Bujjamma, D/o Late G.Israel Resident of LIG-2 HB Colony, Seethammadhara, Visa khapatnam - 13.
Are ordered to take notice that the above I.A. stands posted to 30-1-23 you are therefore ordered to appear before the above court at 10.30 AM either personally and through your advocate, to state your objections if any else next step will be ordered in your absence.
P.RAMAKRISHNA
Advocate for the Petitioner/plff

In the Honourable court of the VIIth additional district judge at visakhapatnam.
IA 546/22 O.S. 448/12
Between
Vadamodula Srinivasarao
.......Petitioner/plff
And
Gadi Israel (died)+others
....Respondents/Debts
Notice
The respondents in the above IA described below are avoiding receipt of notice through court and by registered post hence the respondents.
(R4) Sri Gadi Bhaskararao s/o late Israel aged 39 years re siding at LIG-2 HB Colony, Seetha mmadhara. Visakhapatnam - 13.
(R5) Smt Bujja mma, D/o Late G.Israel Resident of LIG-2 HB Colony, Seethammadhara, Visa khapatnam-13.
Are ordered to take notice that the above I.A. stands posted to 30-1-23 you are therefore ordered to appear before the above court at 10.30 AM either personally and through your advocate, to state your objections if any else next step will be ordered in your absence.
P.RAMAKRISHNA
Advocate for the Petitioner/plff

జగన్ రెడ్డి హామీలు మాటల్లోనే...: బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర - అనకాపల్లి: ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 98.5 శాతం నెరవేర్చామని ప్రజలను మోసం చేస్తున్నారని ముఖ్యంగా రైతులకు ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం చేయూతనందిస్తుందని ముఖ్యమంత్రి ప్రకటన మాటలకే పరిమితం అయిందని టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. ఒకసారి ఎన్నికల వాగ్దాన పత్రాన్ని చూస్తే రైతులను ఏ విధంగా మోసం చేశారో అర్థం అవుతుందని మేనిఫెస్టోలో చెప్పింది ఒకటి ప్రభుత్వం ఆచరిస్తుంది మరొకటని ఆ రైతు భరోసా కింద ప్రతి రైతుకు సంవత్సరానికి 12,500 అని చెప్పి ? 7500 కుదించారని రకరకాల ఆంక్షలతో 65 లక్షల మంది రైతులు ఉంటే 45 లక్షల మందికి రైతు భరోసా ఇస్తున్నారని ఇక కౌలు రైతులకు మొండి చెయ్యి చూపరని నాగ జగదీష్ మండిపడ్డారు. వైసిపి అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే జగన్ రాష్ట్రములోని సాగునీటి యాజమాన్య సంఘాల వ్యవస్థను ఒక్క కలం పోటుతో రద్దు చేశారని ఆ వెంటనే యాజమాన్య సంఘాలు నీరు చెట్టు కార్యక్రమం కింద చేపట్టిన చెరువులు పూడికతీత, చెరువులలో ముళ్ళ పొదలు వంటి కార్యక్రమాలకు చేపట్టిన వాటికి రైతులకు బిల్లులు చెల్లించలేదని గ్రోయిన్ మరమ్మతులు చేపట్లేదని నదుల్లో నీరు ఉన్న రైతాంగానికి చేరడం లేదని సాగునీటి ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయకపోవడంతో కాలువలు మరమ్మతులకి కూడా నోచుకోలేదని నాగ జగదీష్ మండి పడ్డారు. రైతులు కలలకు సాకారంగా పోలవరం ప్రాజెక్టు పనులు మీ ప్రభుత్వం ముందుకు తీసుకు వెళ్లకపోవడం వల్ల పోలవరం ఎడమ కాలువ పనులు జరగడం లేదని ఉత్తరాంధ్రకు సాగునీరు తాగునీరు అందించే బాబు జగజ్జీవన్ రామ్ సృజన స్రవంతి ప్రాజెక్టు ముందుకు సాగలేదని మొత్తంగా రైతాంగానికి ద్రోహం చేశారని అన్నారు.

రాజవరంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్: శ్రీరాంపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి రాజవరం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్‌లో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పి.కావ్య, 104 డాక్టర్ బత్తుల రత్న శేఖర్ సంయుక్తంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు బి.పి, సుగర్, ఫిట్స్, గుండె జబ్బులు, థైరాయిడ్, క్యాన్సర్, కిడ్నీ వ్యాధులు, పక్షవాతం, లెప్రసి, టి.బి వ్యాధులు బారిన పడిన వారిని, జ్వర పీడితులను, గర్భిణీలను, బాలింతలను పరీక్షించి రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారని ఆరోగ్య విస్తరణ అధికారి అర్.జె.బాలాజీ సింగ్ తెలిపారు. అలాగే మంచాన పడియున్న దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఇంటికి వెళ్లి డాక్టర్ల బృందం పరీక్షించి సూచనలు, సలహాలు ఇచ్చి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోసల అమ్మాజి, ఎంపీటీసీ గోసల మరినమ్మ, కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్, మలేరియా ఇంఛార్జి నోడల్ ఆఫీసర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్.దుర్గా రాణి, స్థానిక సచివాలయం హెల్త్ సెక్రటరీ ఎల్.నాగ సత్యవతి, 104 డి.ఈ.ఓ. డి.శివ లక్ష్మి, 104 వాహన పైలెట్ ఎం.బి.కే రాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ వాలంటీర్లుగా స్వచ్ఛంద సేవకులకు అవకాశం

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ వాలంటీర్లుగా స్వచ్ఛందంగా సేవలందించేందుకు ఆసక్తిగల యువకులు, వ్యాపారులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, సంఘ సేవకులకు అవకాశం కల్పిస్తున్నామని పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ గుమ్మడి రమేష్ ఓ ప్రకటనలో తెలియచేసారు. పోలీసులతో కలిసి రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించడం రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రెగ్యులేషన్ చేయడం, వాహన చోదకులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించుట, ముఖ్యమైన కూడలిలో ట్రాఫిక్ పోలీసులతో ట్రాఫిక్‌ని క్రమబద్ధీకరించుట, పండుగలు, ఉత్సవాలు సందర్భంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరించుట వంటి విధులు నిర్వహించాల్సి వస్తుందన్నారు. పెందుర్తి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాయుడు తోట వేపగుంట, సింహపురి కాలనీ, సుజాతనగర్, కృష్ణరాయపురం, పురుషోత్తపురం, పినగాడి , పెదగాడి, చిన్నముసిడివాడ పెందుర్తి జంక్షన్ తదితర ప్రాంతాలలో నివసిస్తున్న ఆసక్తిగలవారు తనను నేరుగా గానీ, ఫోన్ నెంబర్ 9440796064 ద్వారా గానీ సంప్రదించాలని ఎస్సై రమేష్ తెలియజేశారు.

ఓలే లీడ్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు స్టెమ్ స్కాలర్‌షిప్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్ మ్యాథ్స్ (స్టెమ్)లలో లింగ అంతరాన్ని తగ్గించడానికి గానూ లీడ్ సహకారంతో ఓలే మహిళలకి స్కాలర్‌షిప్‌లు అందజేస్తుందని లీడ్, ఓలే ప్రతినిధులు చెప్పారు. భారతదేశం వ్యాప్తంగా మొత్తం గ్రాడ్యుయేట్లలో మహిళలు దాదాపు 43 శాతం ఉన్నారని, ఇది ప్రపంచంలోనే అత్యధికం కానీ పరిశోధనా అభివృద్ధి సంస్థలు విశ్వవిద్యాలయాలలో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు సాంకేతిక నిపుణులలో కేవలం 14 శాతం మాత్రమే

ఉన్నారన్నారు. స్టెమ్ మేజర్‌లలో మహిళల ప్రాతినిధ్యం తక్కువగా ఉండటం ఈ లింగ వ్యత్యాసాన్ని రూపుమాపడంలో సహాయపడటానికి, ఈ సంవత్సరం ప్రారంభంలో, భారతదేశం అంతటా బాలికలకు స్టెమ్ స్కాలర్‌షిప్‌లను లీడ్ భాగస్వామ్యంతో ఓలే ప్రకటించిందన్నారు. స్కూల్ ఎడ్‌టెక్ ప్లేయర్ లీడ్ 3000కు పైగా పాఠశాలలను 1.2 మిలియన్ కంటే ఎక్కువ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడానికి శక్తినిస్తుందని తెలిపారు.

గర్భిణీ సుఖ ప్రసవానికి వైద్యాధికారి కృషి

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రక్తపోటుతో బాధపడుతున్న గిరిజన గర్భిణీ సుఖ ప్రసవం కోసం దారకొండ పిహెచ్‌సి వైద్యాధికారి డీకే.హిమబిందు ఎంతో కృషి చేశారు. ఆసుపత్రి నుంచి చెప్పా పెట్టకుండా స్వగ్రామానికి వెళ్లిపోయిన గర్భిణీని తిరిగి ఆసుపత్రికి తీసుకుని వచ్చి ఆశ కార్యకర్తతో కేజీహెచ్‌కి పంపించి సుఖప్రసవానికి వైద్యాధికారి ఎంతో శ్రద్ధ చూపించారు. దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శివారు చింతగొప్ప గ్రామంలో ఈ నెల 11న వైద్యాధికారిణి హిమబిందు వైద్య శిబిరం నిర్వహించారు. అందులో భాగంగా వైద్యాధికారిణి గృహాలను పరిశీలిస్తుండగా నెలలు నిండి ప్రసవం కోసం చూస్తున్న గర్భిణి జి.కుమారిని పరీక్షించగా రక్తపోటు అధికంగా ఉన్నట్లు గుర్తించి అంబులెన్స్‌లో దారకొండకు, అక్కడి నుంచి చింతపల్లి సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఈ నెల 12న కుమారి ఎవరికీ చెప్పకుండా ఆసుపత్రి నుంచి స్వగ్రామానికి వచ్చేసింది. ఏఎన్ఎం, మహిళా పోలీసును చింతగుప్ప పంపి కుమారిని దారకొండ ఆసుపత్రికి తీసుకువచ్చారు. కౌన్సిలింగ్ ఇచ్చి అంబులెన్స్‌లో చింతపల్లి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో నర్సీపట్నం తీసుకువెళ్లారు. అర్ధరాత్రి విశాఖ కేజిహెచ్‌కు తరలించారు. అక్కడ కుమారి ఆడశిశువుకు జన్మనిచ్చింది. దీంతో గర్భిణీ సుఖప్రసవం కోసం తీసుకున్న చొరవకు ఈ ప్రాంత వాసులు వైద్యాధికారిని అభినందించారు.

ముగిసిన సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర - వి ఆర్ పురం: మండలంలో గత నాలుగు రోజులుగా సంక్రాంతి వేడుకలు ఘనంగా ప్రజలు జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ప్రతి ఇంట్లో కొత్త, గత అల్లుళ్లతో, బంధుమిత్రులతో ప్రతి ఇల్లు సంతోషంగా ఆనందంగా గడుపుకున్నారు. సంక్రాంతి రోజున వారి వారి ఇష్టదైవాలకు పూజలు నిర్వహించుకున్నారు. సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో మహిళలు పాల్గొని విజేతలైన వారు బహుమతులు గెలుచుకున్నారు. ఈ సంవత్సరం సంస్కృతి సాంప్రదాయాలు బద్దంగా కోడిపందాలు జరగటం విశేషం.

దుంబ్రిగూడ: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక మండల కేంద్రంలో అల్లూరి యూత్ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాలు సోమవారంతో ఘనంగా ముగిసాయి. మూడు రోజులపాటు స్థానిక గ్రామస్తులు యువతి, యువకులు చిన్న పెద్ద తేడా లేకుండా గిరిజన సంప్రదాయమైన దింసా నృత్యం ప్రదర్శిస్తూ ఆనందంగా పండుగను జరుపుకున్నారు.

పర్యాటకులతో కిక్కిరిసిన మారేడుమిల్లి

విశాలాంధ్ర - మారేడుమిల్లి: మారేడిమిల్లి స్థానిక పోలీస్ స్టేషన్ సెంటర్‌లోని ప్రధాన రహదారులు పర్యాటకులతో, వాహనాలతో నిండిపోయాయి. సంక్రాంతి, కనుమ పర్వ దినాలను పురస్కరించుకొని మారేడుమిల్లికి పర్యాటకుల తాకిడి పెరగడంతో వాహనాలు తప్పించుకోవడానికి వీలు కుదరకపోవడంతో చిన్నపాటి ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ప్రతి దుకాణం పర్యాటకులతో నిండిపోవడంతో దుకాణ దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక జల తరంగిని, అమృత ధార, గుడిసె ప్రాంతాలలో ఇదే పరి స్థితి ఉండడంతో మారేడుమిల్లి పర్యాటకులతో నిండిపోయింది.

నగరంలో రెండు వర్గాల మధ్య కొట్లాట

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం జి.వెంకటాపురం పంచాయతీ శివారు నగరం గ్రామంలో రెండు వర్గాల మధ్య కొట్లాట జరిగింది. క్రికెట్‌లో యువకుల మధ్య చెలరేగిన తగాదా కాస్త సోమవారం జరిగిన తీర్థంలో ఇరువర్గాలు కర్రలతో పరస్పర దాడులు చేసుకున్న స్థాయికి చేరింది. ఈ కొట్లాటలో వంకలు శ్రీను అనే యువకుడి తలకు బలమైన గాయం తగలడంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై రామకృష్ణారావు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం నర్సీపట్నం డిఎస్పీ ప్రవీణ్‌కుమార్, సిఐ రమణయ్యలు గ్రామంకు వచ్చి జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణారావు ఉన్నారు.

ఘనంగా రామునాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి: బీజేపీని ఇంటి పేరుగా చేసుకున్న ఆ పార్టీ పెందుర్తి నియోజకవర్గం ఇన్చార్జి గొర్లె రాము నాయుడు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక కళ్యాణ మండపంలో జరిగిన వేడుకల్లో ఆ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గండి వెంకట సత్యనారాయణ, స్టేట్ ప్రోటోకాల్ కమిషన్ కన్వీనర్ బాల రాజేశ్వరరావు, స్టేట్ కార్యవర్గ సభ్యులు రెడ్డి రామునాయుడు, వేపకుంట ప్రెసిడెంట్ ఆర్. జయరాజు, పెందుర్తి రూరల్ ప్రెసిడెంట్ సన్యాసిరావు, సబ్బవరం ప్రెసిడెంట్ జీఎస్ నాయుడు, స్కిల్ డెవలప్మెంట్ కన్వీనర్ నాదెళ్ల జ్యోతి, పార్టీ నాయుకులు శ్రీనివాస్, నాయుడు, రాజేష్ తదితర ప్రముఖులు రామునాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేద పండితులు రాజేష్ శర్మ ఆయనకు వేదాశీర్వాచనం అందజేశారు. స్థానిక లయోలా వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు, దుస్తులు అందజేశారు.

పాయకరావుపేటలో చోరీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని బృందావనం కాలనీ వద్ద ఉన్న లే అవుట్ లోనీ అనసూరి నూకరాజు ఇంట్లో చోరి జరిగింది. ఈ చోరీలో సుమారు 102 గ్రాముల బంగారం దొంగలు దొంగిలించక పోయినట్లుగా బాధితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. క్లూస్ టీం సిబ్బంది వచ్చి తనిఖీలు నిర్వహించారు. సిఐ అప్పలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జ్యోతి బసు మార్గమే ఈ దేశానికి సరైన మార్గం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సిపిఐఎం పొలిట్ బ్యూరో సభ్యులు, మొదటి తరం నాయకుల్లో ఒకరు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు మార్గమే ఈ దేశానికి సరైన మార్గమని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు లోకనాథం వెల్లడించారు. జ్యోతి బసు 13వ వర్ధంతి సభ మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం ఆవరణలో సిపిఐఎం జిల్లా కమిటీ నిర్వహించింది. జ్యోతిబాసు చిత్రపటానికి లోకనాథం, జిల్లా కమిటీ సభ్యులు పి. మణి, ఎం సుబ్బారావు, వి నరేంద్ర కుమార్, డి అప్పలరాజు, జి. వి. ఎన్. చలపతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సభకు ముఖ్య వక్తగా లోకనాథం పాల్గొని మాట్లాడుతూ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన కామ్రేడ్ జ్యోతిబసు కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడానికి కీలక పాత్ర వహించారని, సంపూర్ణ స్వాతంత్రం కోసం అనేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. భారతదేశంలో మోడీ ప్రభుత్వం పేద రైతులకు భూములు పంపిణీ చేయకుండా ఉన్న భూముల్ని లాక్కొని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం వల్ల వ్యవసాయరంగం పూర్తిగా నాశనం అవుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలని కార్పొరేట్ల మయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.వెంకట్రావు, కె.కుమారి, ఎం సూరీడు, వై.రాజు, జి.వి.ఎన్.చలపతి, దండు నాగేశ్వర రావు, పి. శంకరావు తదితరులు పాల్గొన్నారు.

పరవాడ: కామ్రేడ్ జ్యోతి బసు సేవలు చిరస్మరణీయం అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ అన్నారు. జెఎన్ ఫార్మాసిటీలో జ్యోతి బస్ 13వ వర్థంతిని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జ్యోతి బసు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. భారతదేశంలో అనేక కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించిన జ్యోతి బస్ చూపించిన బాటలో కార్మిక వర్గం ప్రయాణించాలని గనిశెట్టి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్రి వెంకు నాయుడు, కర్రి పెంటారావు, కె.కృష్ణ, పి అప్పారావు, ఎ.రాజు తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి

మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర - అనంతగిరి: నారా లోకేష్ జనవరి 27న చేపట్టే యువగళం కార్యక్రమం పాదయాత్రను యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అరకు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు అంటిపర్తి బుజ్జిబాబు అధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి అన్ని వర్గాల వారు ఇబ్బందులకు వివక్షకు, నిర్లక్ష్యానికి గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని, గత తెలుగుదేశంపార్టీ హయాంలో అండగా ఉండేందుకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చేవారని, ఇప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి దానిని కూడా రద్దు చేశాడని విమ ర్శించారు. యువతకు అండగా నిలబడాలన్న ఉద్దే శంతో యువత హక్కులు సమస్యలపై పోరాటం చేసేందుకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జనవరి 27 నుంచి పాదయాత్రను ప్రారంభించ నున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంటిపర్తి బుజ్జిబాబు, మండల ప్రధాన కార్యదర్శి తేడబారికి ఆనంద్, మండల ఉపాధ్యక్షుడు సారా దన్ను, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కిల్లో సాయిరాం, మండల ఎస్టీ సెల్ ప్రధా న కార్యదర్శి కిముడు కళరాజు, కొత్తూరు వైస్ ప్రెసిడెంట్ గాలి నరేంద్ర, వార్డు మెంబర్ జాన్ని అప్పారావు, టీడిపి సీనియర్ నాయకులు బిడ్డ లక్ష్మణ్, బిడ్డ దేముడు, యువ నాయకులు దుంబరి శ్యామ్, కొరుబారికి చందర్ రావు, సోవేరి వెంకటరావు, త్రినాథ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో పెరిగిన అరాచకాలు

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర - నాతవరం: వైసిపి మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో అరాచకాలు, దాడులు పెరిగిపోయాయని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మంగళవారం నాతవరం మండలం జిల్లేడుపూడి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యన్న ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వ్యతిరేక పాలనను వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ వైసిపి పాలనలో రోజురోజుకు దోపిడీలు, అరాచకాలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులకు దిగుతున్నారన్నారు. ఏడుకొండల వెంకన్నస్వామీ కాటేజీల ధరలు పెంచి తిరుమల దేవస్థానాన్ని ఒక ప్రైవేటు లిమిటెడ్ కంపెనీగా మార్చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాజీ జెడ్పిటిసి కరక సత్యనారాయణ, మాజీ డిసిసిబి డైరెక్టర్, జిల్లేడిపూడి సర్పంచ్ నాయకుల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అగ్నివీర్ వాయు నియామక ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకంలో చేరి దేశానికి సేవ చేయాలనుకుంటున్న నిరుద్యోగ యువకులకు అగ్నివీర్ వాయులో చేరుటకు భారత వైమానిక దళం గ్రూప్ వై మెడికల్ అసిస్టెంట్ ట్రేడ్ కోసం పురుష అభ్యర్థులు ఫిబ్రవరి 4,5,7,8 వరకు నియామక ర్యాలీలో పాల్గొనుటకు చెన్నై ఎయిర్‌ఫోర్స్‌లో హాజరు కావాలని సెట్విజ్ సీఈఓ తెలిపారు. వివరాలకు 9345377868 నెంబర్‌ను సంప్రదించాలని, కావున యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనారోగ్యంతో పసికందు మృతి

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని పోర్నపాదురు గ్రామానికి చెందిన పొట్టంగి రాంబాబు సుమీలకు చెందిన నాలుగు నెలలు పాప మంగళవారం అనారోగ్య కారణంగా మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యంగానే పాప మృతి చెందిందని జెడ్పీటీసీ గంగరాజు ఆరోపించారు. గత నెలలో అనంతగిరిలో పసి పాప అనారోగ్యంతో ఉన్నప్పుడు ఆసుపత్రికి తీసుకుని వెళ్తే డాక్టర్ చూడకుండానే ఎస్.కోట రిఫర్ చేశారని, ఆ బిడ్డ మృతి చెందిందని వైద్యులు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా పట్టించుకోని వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

నేడే ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర - చింతపల్లి: దివంగత నేత నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులు అర్పించేందుకు పార్టీ శ్రేణులు బుధవారం చింతపల్లి తరలి రావాలని తెదేపా చింతపల్లి మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెదేపా వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు, నటరత్న నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి కార్యక్రమం చింతపల్లి పాత బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించేందుకు పార్టీ శ్రేణులంతా బుధవారం 10 గంటలకు చింతపల్లి కి రావాలని ఆ పార్టీ (తెదేపా) మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతి ప్రదానం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డ్ వెంకన్న పాలెం మురళి కృష్ణ యాదవ్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి మంగళవారం వార్డ్ అధ్యక్షులు మజ్జి సోమేశ్, స్థానిక నాయకులు జయశంకర్, సర్వసిద్ధి శ్రీలక్ష్మి, పాసి చిన్న, సర్వసిద్ధి శ్రీనివాసరావు, చెల్లిబోయిన శ్రీనివాసరావు చేతుల మీదుగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు.

మార్సెల్లస్ నుంచి క్వాంట్ ఫండ్ విడుదల

విశాలాంధ్ర - విశాఖ సిటీ: సుప్రసిద్ధ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ కంపెనీ మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వినూత్నమైన క్వాంట్ ఆధారిత ఫండ్ మార్సెల్లస్ మెరిటార్‌క్యును విడుదల చేసింది. రిటైల్ ఇన్వె స్టర్లకు రిస్క్ సర్దుబాటు చేసిన రాబడులను అందించే రీతిలో దీనిని డిజైన్ చేశామని మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ సౌరభ్ ముఖర్జీ చెప్పారు. మెరిటార్‌క్యులో కనీస పెట్టుబడి మొత్తం 10లక్షల రూపా యలని, ఈ ప్రొడక్ట్, డైవర్సిఫైడ్ పోర్ట్‌ఫోలియోను సృష్టిం చడం లక్ష్యంగా చేసుకుందన్నారు. దీనిలో 35-45 స్టాక్స్ భారీ, మధ్య స్మాల్ క్యాప్ విభాగాలలో ఉంటాయన్నారు.

రక్తదానం చేయండి-ప్రాణాలను కాపాడండి

విశాలాంధ్ర -పాడేరు: తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా బుధవారం పాడేరు జిల్లా ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ ప్రకటనలో వారు మాట్లాడుతూ సర్వ కోటి జీవరాశులకు ప్రాణాధారం రక్తమేనని రక్తం అందక ఎంతోమంది ప్రమాదాలు సంభవించినప్పుడు శస్త్రచికిత్సలు జరిగినప్పుడు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రాణాధారమైన రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమన్నారు. అది రక్తదానం ద్వారానే సాధ్యమవుతుందని ఎన్టీఆర్ అమరజ్యోతి, లెజెండరీ రక్తదానం శిబిరం పేరుతో పాడేరు జిల్లా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పాడేరు స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి జిల్లా ఆసుపత్రిలో రోగులకు పాలు రొట్టె పంచి రక్తం దాన శిబిరం ఏర్పాటు చెయ్యనున్నట్లు తెలిపారు. పాడేరు నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనాలని ఆమె తెలిపారు.

30న 'ఉక్కు ప్రజాగర్జన' జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కూర్మపాలెం: ఈ నెల 30 జరుగు 'ఉక్కు ప్రజాగర్జన' జయప్రదం చేయాలని పోరాట కమిటి ప్రతినిధులు ఉక్కు కార్మికులకు పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకాలను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో 705వ రోజు రిలే నిరహార దీక్షా శిబిరంలో డబ్ల్యు.ఆర్.ఎం-1,2, విభాగాల కార్మికులు, వివిధ యూనియన్ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. రిలే నిరహార దీక్షా శిబిరంలో సంఘీ భావంగా పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ, నాయకులు ఎస్.రామారావు, జె.రామకృష్ణ, వరసాల శ్రీనివాసరావు, కె.పరంధామయ్య, చిత్రాడ సన్యాసిరావు, కె.శ్రీనివాస నాయుడు, గుమ్మడి నరేంద్ర, బి.డేవిడ్ తదితరులు మాట్లాడుతూ విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామనే ప్రకటన కేంద్రం నుండి వెలువడే వరకు ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయడానికి ఈనెల 30న "ఉక్కు ప్రజాగర్జన" పేరుతో ఒక బహిరంగ సభ ఏర్పాటు చేశామని అన్నారు. ఈ పోరాటాన్ని ప్రజా ఉద్యమంగా మలిచేందుకు రాజకీయ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన గర్జనకు మన వంతుగా అందరూ ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని "ఉక్కు ప్రజాగర్జన"కు వేలాదిగా తరలి రావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంట్ నాయకులు మురళి, భాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీఆర్పీఎఫ్ సౌత్ జోన్ రాష్ట్రాల కన్వీనర్‌గా సీతారాం



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆల్ ఇండియా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(ఏఐసిఆర్పిఫ్) సౌత్ జోన్ రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్,కర్ణాటక,కేరళ,తమిళనాడు, తెలంగాణల కన్వీనర్‌గా ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులుగా ఉన్న గొండు సీతారాంను దేశంలోని అన్ని రాష్ట్రాల ఏఐసీఆర్పీఎఫ్ ప్రతినిధులు మంగళవారం దేశ వ్యాప్తంగా నిర్వహించిన వర్చ్యువల్ విధాన ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేశ వ్యాప్తంగా బాలల హక్కుల పరిరక్షణకు సేవలు అందిస్తున్న ఈ జాతీయ ఫోరంలో 14 రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల నుండి ఎన్నో ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయా రాష్ట్రాల 14 మంది సీనియర్ కన్వీనర్లను జాతీయ, అన్ని జోనళ్ళ రాష్ట్రాలకు కన్వీనర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు ఫోరం జాతీయ సలహాదారులైన జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ ఛైర్ పర్సన్ ప్రొఫెసర్ శాంతా సిన్హా,మాజీ ఐపిఎస్.అధికారి వి.వి.లక్ష్మి నారాయణ, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది అశోక్ అగర్వాల్, అంతర్జాతీయ స్థాయిలో బాలల హక్కుల పరిరక్షకులు ఆర్.వెంకటరెడ్డి, డి.ప్రకాష్‌లు సారథ్యం వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో గత 22 ఏళ్లుగా సీఆర్పీఎఫ్ తరపున వివిధ హోదాల్లో నిర్విరామ సేవలు అందించిన సీతారాం దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ గా ఏకగ్రీవ ఎన్నిక కావడం ఆయన ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు.